ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- కవిటి : మండలంలోని బోరివంక గ్రామంలో శనివారం ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఏపీఎం గోవింద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. మనం వేసే ఓటు ప్రజాస్వామ్యానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్. గుణవతి, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, సీసీలు,వివోఏలు,డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే ముఖ్యమంత్రికి మరోసారి పట్టం కడదాం

ఏపీ శాసనసభాపతి స్థానిక వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : నవరత్న పథకాలు ద్వారా ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేసిన ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి అని మరోసారి అధికారంలోకి వస్తేనే పేద ప్రజలు సుఖ సంతోషాలతో ఉండ గలరని సభాపతి స్థానిక వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాల వలస మండలం కొర్ల కోట గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అమలపరుస్తున్న సంక్షేమ పథకాలు మరియు ఈ నియోజక వర్గంలో తాను చేసిన అభివృద్ధిని వివరించి వైసిపి కి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లా డుతూ ప్రజలు ఇబ్బందులు పడ కూడదనే ఉద్దేశ్యంతో కరోనా సమయంలో కూడా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథ కాలను యధావిధిగా అమలు చేశారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కరో నాను ఆరోగ్యశ్రీలో చేర్చి పేద ప్రజల జీవితా లకు భరోసా ఇచ్చిన ఏకైక సీఎం జగన్ అన్నారు. అమ్మ ఒడి, చేయూత, వాహన మిత్ర,రుణమాఫీ వంటి దాదాపు 33 సంక్షేమ కార్యక్రమాలు ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి అవిశ్రాంతంగా శ్రమించా రన్నారు. ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇచ్చే ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్ మూర్తి జడ్పిటిసి బెండి గోవింద రావు పిఎ సిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీని వాసరావు వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు స్థానిక మాజీ సర్పంచ్ సువ్వారి నేతాజీ ఎంపీటీసీ అభ్యర్థి గురుగుబెల్లి ధర్మారావు స్థానిక నాయకులు తిర్లంగి రామారావు కన్వీనర్ తమ్మినేని రామారావు తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీతో మేలు జరిగితేనే ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి

ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు సత్యరాజు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : గడిచిన ఐదేళ్ళులో మీ ఇంటికి ఏదో ఒక రకంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మేలు జరిగితేనే వస్తున్న ఎన్నికల్లో మీరు ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమా మల్లేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజులు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోగల చిట్టీవలస పంచాయతీని పలు గ్రామాల్లో సర్పంచ్ సంపతిరావు వెంకటరమణ అద్వర్యంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికి వెళ్ళి టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంటు అభ్యార్థిగా పేరాడ తిలక్‌కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారని వీరికి మీరంతా ఓట్లు వేసి అత్యంధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదే టిడిపికి ఓటేసి గెలిపిస్తే మళ్లి జన్మభూమికమిటీలకు అధికారం వస్తుందని మీకు ఏ సంక్షేమ పథకం కావాలన్నా మీరు మళ్ళీ వారి ఇంటి చుట్టూ తిరగాల్సి వస్తుందని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపి నాయకులు మీ ఇంటికి వచ్చి మాయమాటలు చెబితే మీరు నమ్మవద్దని ప్రజలకు వివరించారు. వస్తున్న ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమ సుందరరాజు, సచివాలయ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, వైఎస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు కవిటి రామరాజు, పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, బమ్మిడి గణపతి, బగాది దివాకర్, బొడ్డు వెంకట రమణ, సుంకరి జనార్ధనరావు, కాళ్ళ సంజీవరావు, బొడ్డు చెంచులు, సింగుపురం వినోద్, గొద్దు చిరంజీవి, హనుమంతు గోవింద్, హనుమంతు దాలయ్య, బమ్మిడి శ్రీరామ్మూర్తి, అల్లు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

అపారిశుద్ధ్యంతో ప్రజలు ఇబ్బందులు

విశాలాంధ్ర - నందిగాం : మండలంలోని సైలడ పంచా యతీలో పారిశుద్ధ్య సమ స్యలతో స్థానికులు ఇబ్బందులు పడు తున్నారు. కాలువ వ్యవస్థ లేకపో వడంతో మురుగు, వీధిలో పేరుకు పోతుంది దీంతో దోమలు దుర్గం ధంతో అవస్థలు పడుతున్నామని తరచూ రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఈఓపిఆర్‌డి రాజారావు వద్ద ప్రస్తావించగా క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఘనంగా ప్రారంభమైన ప్రతిష్టా విగ్రహముల తీరువీధి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం పెద్ద హరిశ్చంద్ర పురం గ్రామంలో గ్రామస్థుల సహకారంతో నిర్మించిన శ్రీ రాజ రాజేశ్వరి సహిత వెంకటేశ్వర స్వామి వారి పంచా యతన ఆలయ విగ్రహ శిఖర పున: ప్రతిష్టా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శనివారం వేలాధి మంది భక్తులు గ్రామస్థులచే వేదపు రోహి ంతులు పెంట వెంకట సుబ్రహ్మణ్యశర్మ ఆద్వ ర్యంలో గ్రామ దేవాలయ పురోహితుల వారి పర్యవేక్షణలో మేళతాళాలలో, కోయి డాన్సులతో అమ్మవారిని ఊరేగింపుగా తీరువీధి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిన 50కుటుంబాలు

పార్టీలోకి ఆహ్వానించిన ఉమ్మడి టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు : ఎన్నికల ప్రచారంలో భాగంగా జలుమూరు పంచాయితీ జలుమూరు పంచాయితీ, జలుమూరు, కొనసింహాద్రి పేట, కిల్లివాని పేట నమలపేట, చిన్న నమల పేట విచ్చేసిన ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి కి మంగళ హర తులు, పూలమాలలతో ఘనస్వాగతం మండల, గ్రామ నాయకులు పలికారు. అనంతరం రమణమూర్తి ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీ పార్టీలో చేరిన నామన పార్వతీశం, కోల వరప్రసాద్, రేపే సోమేశ్వరరావు, కోన సింహాద్రి పేట గ్రామ వైసీపీ వార్డు సభ్యులు మెట్ట ఆనంద్, బమ్మిడి దళినాయుడు, వెంకటేష్, దల్లయ్య, మామిడి నారాయణ మరియి 50 పైగా కుటుంబాలకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ హెల్పింగ్ హాండ్స్ సంఘ సభ్యులు ఉదారత

విశాలాంధ్ర - కవిటి : అంబేద్కర్ హెల్పింగ్ హాండ్స్ సంఘు సభ్యులు తమ వంతు బాధ్యతగా నిరుపేద కుటుంబాలుకు ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఉదారత చాటుకున్నారు. విశాఖపట్నం హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతూ కిడ్నీస్ ఫెయిల్యూర్ తో డయాలసిస్ రోగి అయిన విశాఖ పట్నం మాడుగుల లకు చెందిన అచ్చుమ్మ, విశాఖ పెందుర్తి కు చెందిన తలారి నరసమ్మ, అనే ఇరువురు నిరుపేద కుటుంబాలకు డి గొనప పుట్టుగ అంబేద్కర్ హెల్పింగ్ హాండ్స్ సంఘం ద్వారా మందులు కొరకు కొంత ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు బి.ఆనంద్, పి.మధు, ఏ.హేమ కుమార్, డి.మోహన్‌బాబు పాల్గొన్నారు.

మజ్జి అభిమానుల సమావేశం

విశాలాంధ్ర - మందస : పార్లమెంటు అసెంబ్లీ నియోజక వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి ప్రజల కోసం నిరంతరం పని చేస్తూ జీవితాన్ని త్యాగం చేసిన మజ్జి కుటుంబీలను అన్ని వర్గాల ప్రజలు ఆదరించి చేయూతనివ్వాలని దివంగత మజ్జి తులసీదాసు కుమారుడు మజ్జి త్రినాద్‌బాబు, వైద్యులు దువ్వాడ జీవితేశ్వరరావు కోరారు. మందసలో మజ్జి కుటుంబీకులు అభిమానుల ఆత్మీయ సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి దివంగత నేతలు మజ్జి తులసీదాసు, మజ్జి నారాయణరావు, మజ్జి శారద అభిమానులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మజ్జి త్రినాద్‌బాబు రాజకీయ ప్రవేశంపై చర్చ జరిగింది. సమావేశంలో కొర్ల హేమారావు చౌదరి, కొర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పోలింగ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

జె.సి నవీన్‌కుమార్

విశాలాంధ్ర - పలాస : మే 13వ తేదీన జరగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండా లని జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్‌కుమార్ అన్నారు. శనివారం కాశీబుగ్గ టి.కె.ఆర్ కళ్యాణ మండపం, పలాస ఎస్.టి.వో కార్యాలయాల్లో పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న ఎన్నికల పి.వోలు, ఎ.పి.వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రారంభించే ముందు ఇవిఎంలను పరిశీలించుకొని, మార్క్‌పోల్ నిర్వహిం చాలని అన్నారు. అనంతరం పోలింగ్‌ను ప్రారంభించాలని తెలిపారు. పోలింగ్ నిర్వహించే సమయంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో భరత్‌నాయిక్, శిక్షణ తరగతుల ప్రత్యేకాధికారి చిట్టిరాజు, తహశీల్దార్ ఎం.వి.వి.ఎస్.నాయుడు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుకు మాతృవియోగం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : వజ్రపుకొత్తూరు మండల ఆంధ్రజ్యోతి జర్నలిస్టు రాయలతాత భుజంగరావు తల్లి రాయలతాత తిరుపతమ్మ (93) శనివారం మాతృవియోగం చెందారు. ఆమె మృతి వజ్రపుకొత్తూరు ప్రెస్‌క్లబ్ ప్రగాఢ సానుభూతి తెలిపింది.

మద్యం అక్రమ తరలింపుపై కేసు నమోదు



విశాలాంధ్ర - మెళియాపుట్టి : అక్రమంగా ఇద్దరు వ్యక్తులు ఒడిశా నుంచి మద్యంను తరలిస్తుండగా ఎన్నికల నిఘా బృందానికి పట్టుబడ్డారని దీనికి సంబంధించి స్థానిక మెళియాపుట్టి ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పొగిడివెళ్ళి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పర్లాకిమిడి నుంచి తమ గ్రామానికి సుమారు 13 వేల 250 విలువ గల 48 బీర్, 48 ఎంసీ బాటిళ్లను ఆటోలో తరలిస్తుండగా సిరియాకండి గ్రామం వద్ద ఎన్నికల నిఘా బృందానికి పట్టుబడ్డారని, దీనిపై శుక్రవారం సాయంత్రం అప్పటికప్పుడే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించండి

విశాలాంధ్ర - హిరమండలం : శ్రీకాకుళం పార్లమెంట్ వైసీపీ ఎంపీ అభ్యర్థి గా పేరాడ తిలక్, పాతపట్నం నియోజకవర్గం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి గా రెడి శాంతి పోటీ చేస్తున్నారని, వీరు ఇద్దరు కు ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండని శనివారం సాయింత్రం మండలలోని కొండ రాగోలు గ్రామంలో వైఎ స్పార్ సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వైఎస్సార్ సీపీ నాయకులు వెళ్లి నియోజకవర్గం లో రెడ్డి శాంతి ఎంతో అభివృద్ధి చేసారని వంశధార నిర్వాసితులకు అదనపు పరిహారం, సీఎం జగన్ మోహన్ రెడ్డి ద్వారా విడుదల చేయించారని ఇలాంటి ఎమ్మెల్యే ను మనము మళ్ళీ మళ్ళీ గెలిపించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మా మంచి ఎమ్మెల్యే రెడ్డి శాంతి అని, జై రెడ్డి శాంతి జై జగన్ మోహన్ రెడ్డి అని ప్రచారం చేశారు. మొదటి సారిగా ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్ పోటీ లో సీఎం జగన్ మోహన్ రెడ్డి పోటీలో దించారని వీళ్ళు ఇద్దరుకి ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి మళ్ళీ గా జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రి గా చేద్దామని ప్రజలు ను వేడుకొన్నారు. ఈకార్యక్రమం మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్ వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగ పల్ల చిన్న రావు, సర్పంచ్ మూకళ్ల చిన్నయ్య, చక్కబాలకృష్ణ, ఉప సర్పంచ్ వెలమల బాలరాజు, నక్క ఆనంద్, చల్ల పూర్ణ చంద్ర,రావు, పొట్నూరు సింహచలం, అల్లు కృష్ణారావు, బి.మురళి, జి.సురేష్, టి.తవుడు పచారం చేశారు.

ఘనంగా శ్రీ జలభవానీ సమేత కేదారేశ్వరస్వామి ప్రతిష్ఠోత్సవం

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలో పారశిల్లి గ్రామంలో గత మూడు రోజులు నుండి నిర్వహిస్తున్న శ్రీ జలభవానీ సమేత కేదారేశ్వరస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు మావుదూరి శ్రీనివాసశర్మ ఆధ్వ ర్యంలో గ్రామ పెద్దలు, డబ్బీరు కిషోర్‌చంద్ పట్నాయిక్, పంచాయితీ సర్పంచ్, డబ్బీరు కిరణ్‌చంద్ పట్నాయిక్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, నవగ్రహ మండపపూజ నిర్వహించి, శ్రీ జలభవానీ సమేత కేదారేశ్వర స్వామి వారి విగ్రహాలకు పలు రకాల పుష్పాలతో అలంకరణ చేసి, దర్శనం చేసుకున్న భక్తులకు స్వామివారి తీర్ధ,ప్రసాదాలను అందచేశారు. ఈ సందర్భంగా పారశిల్లి గ్రామానికి చెందిన శ్రీ కాశీ విశ్వేశ్వర భజన బృందం, జలుమూరు మండలం అక్కివలస గ్రామానికి చెందిన శ్రీ భగవతిమాత భజన మండలి సభ్యులచే భక్తి పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే విగ్రహాలు చేసిన శిల్పి, శ్రీనివాస్‌కు కిషోర్‌చంద్ పట్నాయిక్ సోదరులు ఘనంగా శాలువ కప్పి, సత్కరించి, రూ.10వేలు బహుమతిని అందచేశారు. అనంతరం నిర్వహించే అన్న ప్రసాద వితరణకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై, ప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రి ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమాలకు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పారశిల్లి, కొబగాం పంచాయితీల మాజీ సర్పంచ్‌లు, ఖైరి రామారావు, బగ్గ అప్పారావు, శాంత జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు, గొద్దు శాంతారావు, గ్రామస్థులు, డబ్బీరు కరణ్‌చంద్ పట్నాయిక్, బోనెల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనకు చమర గీతం పాడాలి

ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల

విశాలాంధ్ర - కవిటి : వైసిపి పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసీపీకి చరమ గీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసన సభ్యులు అశోక్ సతీమణి నీలోత్పల అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని చిన్న కర్రీవానిపాలెం, బట్టివాని పాలెం, పెద్ద కర్రీవానిపాలెం, జాలరిపాలెం, కొత్తపాలెం పుక్కళ్ళపాలెం గ్రామాలలో బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలపై ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా డాక్టర్ బెందాళం అశోక్ ను శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సభ్యులుగా కింజరాపు రామ్మోహన్ నాయుడు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చాక "బాబు సూపర్ 6" లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడానికి చంద్రబాబు నాయుడు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

రీ-పోలింగ్ జరగకుండా ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలి

పీవో, ఏపిలో సమావేశంలో జిల్లా కలెక్టర్, మంజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర - నరసన్నపేట : రానున్న శాశనసభ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలో రీ-పోలింగ్ జరగకుండా పి.వో, ఏ.పి. వోలు సక్రమంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, మంజీర్ జిలానీ సమూన్ అన్నారు. శనివారం స్థానిక కళ్యాణ మండపంలో నియోజకవర్గ పి.వో, ఏ.పి.వోల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్, మంజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారుల ఆదేశాల మేరకు నిబంధనలు జాగ్రత్తగా పాటించాలని తెలిపారు. అలాగే ఈ.వి.ఎంల వినియోగాన్ని పూర్తిగా తెలుసుకొని, ఎన్నికల వేళ ఎటువంటి ఆటంకాలకు అవకాశం కల్పించకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి, రామ్మోహన్‌రావు, నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట తహశీల్దార్‌లు, కనకారావు, ప్రసాదరావు, సిహెచ్.నాగమ్మ, భాగ్యవతి, ఎన్నికల డిటి. శరత్, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి అప్పలనాయుడుకి ఘనస్వాగం

తరలివచ్చిన ఉమ్మడి పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర - రణస్థలం : విజయనగరం పార్లమెంట్ ఉమ్మడి పార్టీలు అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు ఎంపి అభ్యర్థిగా ప్రకటించిన తరువాత విజయవాడ నుంచి శుక్రవారం జిల్లాకు చేరుకున్న అప్పలనాయుడుకు జిల్లా ముఖద్వారం పైడిబీమవరం, రణస్థలం మండలకేంద్రం రామతీర్ధాలు జంక్షన్ వద్ద టీడీపీ, జనసేన, బిజేపి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. విశాఖపట్నం నుండి సుమారు 100 కార్లుతో ర్యాలీగా వచ్చిన నాయకులు పూలమాలలతో అపూర్వ స్వాగతం పలుకుతూ కలిశెట్టికి బ్రహ్మరధం పట్టారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ పరిదిలో గల ఉమ్మడిపార్టీ నాయకులు పిషిని జగన్నాధం నాయుడు,రౌతు శ్రీనివాసరావు, దుర్గాశి రామారావు, లంక ప్రభాకరరావు, పిన్నింటి బానోజీరావు, రాంబాబు, కొప్పిశెట్టి లక్ష్మణరావు,మైలపల్లి పోలీసు, కార్యకరక్తలు, అబిమాను,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సారవకోట ప్రచారంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడులు

ఫుల్ జోష్ మీదున్న సారవకోట వైసీపీ క్యాడర్

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట : ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిన మనసున్న ముఖ్య మంత్రి జగనన్నను, వ్యక్తిత్వం కలిగిన మంచి మనిషి దాసన్నను గెలిపించాలని యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడులు కోరారు. శనివారం సారవకోట మండలం కేలవలస, సత్రాం పంచాయితీలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మేమంతా జగనన్నతోనే ఉన్నామంటూ మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భారీగా సంఖ్యలో జనాలు పైకి వచ్చి జగనన్న పాటలకు డాన్సులు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనం గుండెల్లో కొలువైన జగనన్నను మళ్ళీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. జగనన్న ప్రభు త్వంలో మేలు జరిగిన వారందరూ... ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, దేవీ ప్రసాద్, వైస్ ఎంపీపీ గునుపురం రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు, స్థానిక సర్పంచ్‌లు తంగి రమణ, రావాడ భాస్కరరావు తోపాటు సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఇసకలపాలెంలో టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం తీర గ్రామమైన ఇసకలపాలెంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌లు ఈ ప్రచారంలో పాల్గొనడంతో ఇసకలపాలెంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై ప్రచారాన్ని నిర్వహించారు. కార్యకర్తలతో వీధుల్లో కలియ తిరుగుతూ ఎన్నికల ప్రచారంలో నూతనోత్సవాన్ని కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఎమ్మెల్యే అశోక్, ఎంపీ రామ్మోహన్ నాయుడులకు తిలకం దిద్ది హారతులిచ్చి ఘనంగా సత్కరించి వచ్చే ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనపై దుమ్మెత్తి పోసారు. వైకాపా పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.

రాజకీయాల్లో నూతన వరవడి సృష్టిస్తా

స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస రాజకీయాల్లో నూతన వరుడు సృష్టించేందుకే ఎన్నికల బరిలో స్వతంత్రంగా పాల్గొంటున్నానని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ అన్నారు. శనివారం లక్ష్ముడు పేట గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ మాట్లాడారు. కుటుంబ పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. మున్సిపా లిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభి వృద్ధికి కృషి చేస్తానని అందుకుగాను మీ అందరి సహకారం అందించాలని కోరారు. దశాబ్దాల పాలనలో మామా అల్లుళ్లు నియో జకవర్గ అభివృద్ధికి కనీస చర్యలు చేపట్ట లేదని విమర్శించారు. ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. కనీస అభివృద్ధికి చర్యలు తీసుకొని నాయకులను ఎన్నికల్లో బుద్ధి చెప్పాల ని తద్వారా నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడే వ్యక్తిని శాసనసభకు పంపాలని సూచిం చారు. కార్యక్రమంలో సాయి కుమార్ మన్మ ధరావు గోపి రాజశేఖర్ సూర్యారావు ఎస్ దివ్య సువర్ణ సూరిబాబు, భాస్కర్ రావు షణ్ముఖ రావు, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అన్యాయం జరిగిందంటూ ప్రజల్లోకి కలమట...ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా

విశాలాంధ్ర - కొత్తూరు : తెలుగుదేశం పార్టీ తనకు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేసింది అంటూ ప్రజల్లోకి మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ మూర్తి వెళ్ళడం ప్రారంభించారు. మెలియ పుట్టి మండలంలో తోలి రోజున ఆయన పర్యటన కు ప్రజల నుండి ఫరవాలేదు అన్న స్థాయిలో ప్రజలు స్పందించారు. ఇక ప్రజలనుద్దేశించి కలమట చేసిన ప్రసంగంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు ,పార్లమెంట్ స్థాయి అధ్యక్షులు రవికుమార్‌లపై ఎక్కువగా విమర్శలను సంధించారు. ఈ ఇద్దరే తనకు పార్టీ టిక్కెట్ రాకుండా చేసరుఅన్న కలమట ఇంకాస్త ముందుకెళ్లి తన సామాజిక వర్గం అండతో రవికుమార్‌ని ఒడిస్తాను అని ప్రక టించారు. ఇదిలా ఉండగా టీడీపీ టికెట్ రాలేదన్న ఆగ్రహంతో ఉన్న కలమట వెంకట రమణ తాను చెప్పినట్లు ఇండిపెండెంట్ గా పాత పట్నం నుండి పోటీలో ఉంటే తన స్వంత మండలం కొత్తూరు నుండి మద్దతు ఎక్కువగా ఉంటే కొంత ఆశాజనకంగా ఉంటుంది కానీ నిన్నటి వరకు ఆయన వెంట ఉన్న కొందరు టీడీపీ నాయకులు కాదు.. కాదు వ్యక్తి కన్నా తమకు పార్టీ ముఖ్యం అంటూ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ వద్దకు వెళ్ళి పార్టీ నిర్ణయేమే శిరోధార్యం అని అన్నారు. అదే విధంగా ఈ కొందరు టీడీపీ అభ్యర్థి ఎంజీఆర్ వెంట సాగుతున్నారు. కలమట కుటుంబాన్నికి పాత పట్నం నియోజక వర్గంలో ఎంతో కొంత అనుచర వర్గం ఉంది అలా అని ఇండిపెండెంట్‌గా గెలవాలంటే ఈ బలం చాలదు అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కాగా కొత్తూరు వైస్ ఎంపీపీ, జిల్లా వైసీపీ కోశాధికారి లోతుగెడ్డ తులసి వర ప్రసాద్ రావు వైసీపీ టిక్కెట్ ఆశించి బంగ పడ్డారు ఇయేనకు చెప్పుకోదగ్గ అనుచర వర్గం ఉంది వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్డి శాంతికి లోతుగెడ్డ వర్గం మద్దతు ఇచ్చే అవకాశాలు ప్రస్తుతానికి కనిపించలేదు. కలమట ఇప్పటికే లోతుగెడ్డతో చర్చలు జరిపినట్లు సమాచారం ఈ రెండు వర్గాలు కలసి పని చేస్తే. అనుకున్నట్లు కలమట రానున్న ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా రంగంలో ఉంటే అటూ వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతికి ఇటూ టీడీపీ అభ్యర్థి ఎంజీఆర్‌కు గట్టి పోటీ ఇవ్వగలరు విజయానికి ఒక మెట్టు అటూ ఇటూగా ఉండే అవకాశం ఉండో చ్చని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

లోక రక్షకుడు జీసస్

విశాలాంధ్ర - మందస : లోక రక్షకుడు జీసస్ అని శ్రీకాకుళం జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ డా.బిషప్‌లల డిఎస్‌విఎస్ కుమార్ అన్నారు. మందసలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువు ప్రపంచ మానవాళి అందరి పాపానికి పరిహారం చేసి, అందరికి శాంతిని సమాధానాన్ని అనుగ్రహించడానికి శిలువపై బలియాగం అయ్యాడని అన్నారు. కార్యక్రమంలో ఎస్.ఇశ్రాయేల్, ఎస్.జామ్‌ప్రసాద్, డి.శ్రీకర్, ఎస్.పాల్‌మధు, అంద్రేయ లిమ్మా, ప్రాన్సిస్, బి.రాజులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాను : రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - పలాస : తాను 2019 ఎమ్మెల్యే ఎన్నికల ముందు పలాస నియోజకవర్గంలో ప్రజలకు సేవలు అందించాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని, ఆ సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను శతశాతం నెరవేర్చానని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గ ఒక ప్రైవేటు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల్లో నెరవేర్చనని, అయితే పలాసలో రైతు బజారు నిర్మాణం చేపట్టలేకపోయామని తెలిపారు. అందుకు కారణం ఆ స్థలం న్యాయపరమైన వివాదంలో ఉండడం వలన నిర్మాణం చేపట్టలేకపోయామని అన్నారు. గత పాలకులు రైల్వే పై ఓవరు పనులు విడిచి పెడితే తాను ఛాలెంజ్‌గా తీసుకొని ప్రస్తుతం శరవేగంగా రైల్వే ప్లైఓవర్ పనులు చేపడుతున్నామన్నారు. గత 14 ఏళ్లుగా ఆఫ్‌షోర్ రిజర్వాయరు పనులు నత్తనడకన సాగుతుంటే వైసీపీ ప్రభుత్వంలో పనులు చురుకుగా సాగుతున్నాయని తెలిపారు. జీడి రైతులకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతుల సమస్యలను ఒక్క జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలోనే పరిష్కారం జరుగుతుందన్నారు. ప్రతి సారి ప్రతిపక్ష నాయకులు రైతులకు సాగునీరు అందించలేదని ఆరోపణలు చేసేందుకు సిగ్గుపడాలని, అందుకు టీడీపీ నాయకులు టెక్కలి నియోజకవర్గంలో అనుమతులు లేని లిఫ్ట్ ఇరిగేషన్లు నిర్మాణం చేపట్టడంతో పలాస నియోజకవర్గంలో చివారు భూములకు వంశధార నీరు అందలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కిడ్నీ రోగులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో 50 కోట్ల రూపాయలతో 200 పడకల ఆసుపత్రితో పాటు కిడ్నీ పరిశోధన కేంద్రం, ప్రతి ఇంటికి శుద్దజలం అందించాలనే ఉద్దేశంతో 700 కోట్ల రూపాయలతో మంచినీటి పథకానికి శంకుస్థాపన చేయడమే కాకుండా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశామన్నారు. పలాసను పలాస డివిజన్ కేంద్రంతో పాటు పలాసలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మూలపేటలో పోర్ట్ నిర్మాణ పనులు చేపడుతున్నామని, అందుకు పలాస నియోజకవర్గంలో 380 ఎకరాల్లో పారిశ్రామికవాడ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, అందుకు సంబంధించి భూసేకరణ చేపట్టామన్నారు. ప్రజల్లో తన ఇమేజ్‌ను డేమేజ్ చేయడానికి ప్రతిపక్షాలు చూస్తున్నాయని, రాష్ట్ర స్థాయిలో తన పరపతిని తగ్గించాలని కబ్జాలు చేసే మంత్రిగా ఆరోపిస్తున్నారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గౌతు కుటుంబం ప్రజలను అణచివేస్తారని, ఇది టీడీపీ సర్వేలో తెలడం వలన గౌతు శిరీషాకు టిక్కెట్ ఆలస్యం చేశారని గుర్తు చేశారు. తాను రాజకీయాల్లోకి రాకముందే భూ ఆక్రమణలు ఉన్నాయని, కబ్జాలపై సవాల్ విసిరినా ప్రతిపక్షం ముందుకు రాలేదన్నారు. ఆక్రమణదారులు తనపై లేనిపోని ముద్రలు వేస్తున్నారని, తెలుగుదేశం పాలనలోనే సూదికొండలో సర్వే 51లో గల భూములను ఆమ్మేశారని అన్నారు. తన తమ్ముడు ఇప్పటికీ చేపల వేట చేస్తూ బ్రతుకుతున్నాడని, రాజకీయాలు గౌరవంగా హుందాగా చేయాలన్నారు. ఈ ప్రాంతాభివృద్ధికి తాను పునరంకితం అవుతానని, రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గం రూపురేఖలను మార్చేస్తామన్నారు. అందుకు ప్రతి ఒక్కరు సహకరించి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఓటు హక్కు ప్రతి ఒక్క ఓటరు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు ను వినియోగించుకోవాలని వజ్రపుకొత్తూరు తహశీల్దార్ సురేష్ అన్నారు. శనివారం బైపల్లి పంచాయతీ మహిళలు, యువకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు తమ విలువైన ఓటును వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లండ రాజేష్, అంగన్వాడీ కార్యకర్తలు మాజీ సర్పంచ్ దున్న రమేష్, విఆర్‌వో ఇందిరప్రియదర్శిని, విఆర్ఎ కవితలు పాల్గొన్నారు.

గిరిజన గ్రామంలో మేము సిద్దం. మా బూత్ సిద్దం .. వైసీపీని గెలిపించండి

విశాలాంధ్ర - కొత్తూరు : వైసపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో మీ ఓట్లు వేసి గేలి పించండి అని శని వారం మండలం పొన్నూటూరు పంచాయితీ బంకి గూడ గిరిజన గ్రామంలో వైసీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా పెడాడ తిలక్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా రెడ్డీ శాంతి లు పోటీలో ఉన్నారు వీరిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కలమట రమేష్ .పియేసియేస్ డైరెక్టర్ గార రాజుల నాయుడు ఉప సర్పంచ్ చిన్నారావు ,లోకేష్ లు కోరారు సంక్షేమ పథకాలు అమలు గిరిజన ప్రాంతాల అభివృద్ధి సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో నే జరిగాయి మరో సారి సిఎం గా జగన్. మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావలసిన చారిత్రికావసరం ఉంది అని కలమట రమేష్ అన్నారు.

రానున్నది టీడీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర - మందస : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ పార్టీ అధిక మెజార్టీతో గెలిపి టీడీపీ ప్రభుత్వం ఏర్పడుతుందని మండల టీడీపీ అధ్యక్షులు బావన దుర్యోదన అన్నారు. శనివారం మండలంలో బోగాపురం గ్రామంలో ఇంటింటికి టీడీపీ ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే బెల్లిపాటియా గ్రామానికి చెందిన నాగ శుభనాద్, వంజరాపు మోహనరావు, చంద్రశేఖర్‌లు పలాస టీడీపీ అభ్యర్థి శిరీషా సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో కొర్రాయి సూర్యనారాయణ, రట్టి లింగరాజు, దేబాసిస్ పండా, బేసి గణపతి, బేసి ఈశ్వరరావు, అగ్గున్న తిరుపతి, పిన్నింటి వాసులు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడుకు కలిసిన ఎచ్చెర్ల కూటమి అభ్యర్థి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : టిడిపి రాష్ట్ర అద్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకు కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజేపీ ల కూటమి ఎచ్చెర్ల నియోజకవర్గం అభ్యార్థి నడుకూరి ఈశ్వర రావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎచ్చెర్ల అసెంబ్లి స్థానానికి తనకు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా కలిసి కష్టపడి పనిచేసి విజయం సాధించాలని ఈశ్వరరావుకు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎచ్చెర్ల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓలదే కీలక పాత్ర

- 90 నిమిషాల ముందే మాక్ పోల్
- ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా అమలుచేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఎన్నికల నిర్వహణలో పిఓ, ఎపిఓ కీలక పాత్ర, పిఓ ల విధులు అత్యంత ప్రతిష్టాత్మకం అని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సమూన్ అన్నారు. పిఓ గా విధులు నిర్వహించడం గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఒక్క తప్పు జరగకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవిఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై పిఓలు, ఏపివోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శనివారం 80ఫీట్ రోడ్ లో గల అనందమయి ఫంక్షన్ హాల్లో శ్రీకాకుళం నియోజకవర్గం సంబంధిత ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాలను జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సమూన్ పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతులకు జిల్లాకు సంబంధిచిన అన్ని నియోజకవర్గాల్లో పిఓలు, ఏపివోలకు వర్చువల్ శిక్షణ కార్యక్రమాలు జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు అన్ని నియోజకవర్గాల పిఓలు, ఏపివోలు సంబంధిత నియోజకవర్గ కేంద్రాల్లో హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పిఓల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పోలింగ్ రోజున, సంబంధిత పోలింగ్ బూత్ లో పివో దే పూర్తి అధికరమని చెప్పారు. అందరి విధులపైనా పిఓలకు అవగాహన ఉండాలని సూచించారు. రీ పోలింగ్ కు ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని, ఎట్టి పరిస్థితి లోనూ తప్పులు, పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. ఉదయం నుంచే వీలైనంత వరకు వేగంగా పోలింగ్ ప్రక్రియ జరపాలని సూచించారు. పీఓలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా అమలుచేయాలని ఆదేశించారు. తమ వ్యక్తిగత అభిప్రాయాలను ఎక్కడా ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు. ప్రతిచోటా పోలింగ్ కి 90 నిమిషాల ముందే తప్పనిసరిగా మాక్ పోల్ నిర్వహించాలని చెప్పారు. మాక్ పోల్ అనంతరం ఈవిఎంలు డిలీట్ చేయాలని, వివి ప్యాట్లు ఖాళీ చేసి సీల్ చేయాలని సూచించారు. పోలింగ్ ఏజెంట్లుగా వాలంటీర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. హ్యాండ్ బుక్, చేయాల్సిన, చేయకూడని జాబితా, చెక్ లిస్ట్ లను తమతో పాటు ఉంచుకోవాలన్నారు. ముందు రోజు రాత్రే తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 5.30 కే మాక్ పోల్ జరుగుతుంది కాబట్టి, ముందురోజు రాత్రే బూత్ లో ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. మార్చి 16న ఎన్నికల కమిషన్ ఎలక్షన్ ప్రక్రియను విడుదల చేసిందని, గతంలో మీరందరూ ఎన్నికలు విధులు నిర్వహించి అనుభవం ఉన్న అధికారులే అన్నారు. ఎలక్షన్ కమిషన్ సూచనలు ఆదేశాల ప్రకారం అందరూ నడుచుకోవాలి. ఎన్నికల నిబంధనలకు సంబంధించి పుస్తకాలే కాకుండా ఎన్నికలు కమిషన్ 16 వీడియోలు కూడా అందజేసిందన్నారు. శిక్షణ కీలకమన్నారు. కార్యక్రమాల్లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు, డివిజనల్ రెవిన్యూ అధికారి సి హెచ్ రంగయ్య, తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నను కలిసిన కొత్తూరు టీడీపీ నేతలు

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు మండలం కు చెందిన టీడీపీ లోని ఒక బృందం శనివారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడు ను కోటబొమ్మాళి లోని కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిశారు తాజా.పరిస్థితులను అచ్చెన్న అడుగితెలుసుకున్నారు కలిసిన వారిలో టీడీపీ నాయకులు ఏ.మాధవ రావు మా తల గాంది.,జి.కమలాకర్ ,ఏ.ఆనంద్,.పి.అమర్ తదితరులున్నారు.

అభ్యర్థి ఎంపికపై పునరాలోచించాలి...కలమట

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో దేశంపార్టీ అభ్యర్థి ఎంపిక విషయమై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, దేశం పార్టీ అధిష్టానం మరో మారు పునరాలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అన్నారు. పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను కాకుండా వేరొక వ్యక్తికి తెలుగుదేశం పార్టీ టికేట్ ప్రకటించడం పట్ల ఏం చేయాలనే విషయమై కార్యకర్తల, నాయుకుల, లభిమానుల ఆలోచనలకు అనుగుణంగా శనివారం సాయంత్రం ఎల్ఎన్‌పేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తరలి వచ్చిన కార్యకర్తల, అభిమానలతో మాజీ ఎమ్మెల్యే కలమట మాట్లాడుతూ పార్టీ అధిష్టానం పిలుపు నిచ్చిన బాదుడే బాదుడే, ఇదేంకర్మ తదితర కార్యక్రమాలను జిల్లాలో మొదటి స్థానంలో నిలపానాని, భవిషత్ గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర జిల్లాలో రెండవ స్థానంలో నిలిపి పార్టీ అధిష్టానం పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి నాలుగున్నర సంత్సరాల కాలంగా ప్రజల మధ్యలో ఉండి పార్టీని ముందుకు తీసుకు వెళ్లిన తనను కాదని వేరొక వ్యక్తికి ఇక్కడ ఎమ్మెల్యేగాఎలా ఎంపిక చేశారని,అభ్యర్థి విషయంపై మరో మారు అధిష్టానం పునరాలోచన చేయాలని, ఒకవేళ నేను ఏమైనా తప్పు చేసి ఉంటే మీరు ఫలానా తప్పు చేశారు తప్పుకోండని చంద్రబాబునాయుడు చెపితే ఆ క్షణమే నేను తప్పుకుంటానని, తెలియజేస్తూనే ఇది నాకు జరిగిన అవమానము, అన్యాయము కాదు పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు జరిగిన అన్యాయమని ఈ విషయమై నేను ఏం చేయాలో మీరే చెప్పండని ఉద్వేగ భరితంగా అనేక అంశాలపై మాట్లాడారు. తదుపరి మిగతా మండలాల్లో సైతం రెండు రోజులపాటు ర్యాలీలు నిర్వహించిన అనంతరం ఎల్ఎన్‌పేటలో భారీ బహిరంగా సభ ఏర్పాటు చేయనున్నామని,ఆరోజే భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను మీ అందరి సమక్షంలో మీరు ఎలా నిర్ణయిస్తే అలా ముందుకు సాగుతానన్నారు.ఈర్యాలీలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణతో పాటు కలమట సాగర్, ఎల్ఎన్‌పేట, హిరమండలం, కొత్తూరు, మెలియాపుట్టి, పాతపట్నం తదితర మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు, కలమట అభిమానులు, మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్దురాలు మృతి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం జాతీయరహదారిలో సుబ్బారావుపేట గ్రామ సమీపంలో శుక్రవారం సాయింత్రం జరిగిన రోడ్డు ప్రమాధంలో సంతబొమ్మాళి మండలం గెద్దలపాడు గ్రామానికి చెందిన గొర్జల యర్రమ్మ (63) మృతి చెందింది. వివరాల్లోకి వెళితే యర్రమ్మతో సహ తమ కోడలు, బంధువులతో కలిసి శ్రీకాకుళంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ బంధువును పరామర్శటానికి ఆటో వెళ్ళి శ్రీకాకుళం నుంచి తిరుగు ప్రయాణంలో సుబ్బారావుపేట గ్రామ సమీపంలోకి వచ్చే సరికి యర్రమ్మ మల విసర్జనకని రోడ్డు దాటుతుండగా అదే రోడ్డులో నరసన్నపేట నుంచి కోటబొమ్మాళి వైపు వస్తున్న గుర్తు తెలియని ద్విచక్రవాహనం ఢీ కొన్నది. దీంతో యర్రమ్మ కాలుకు, తలకు బలమైన గ్రాయాలు తగలడంతో చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అమె చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు స్థానిక హెచ్‌సీ విశ్వేశ్వరరావు తెలిపారు. తమ కోడలు గుర్రమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

టీడీపీ విజయానికి ఉమ్మడిగా పనిచేయాలి

మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి



విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి టిడిపి, జనసేన, బిజేపి శ్రేణులు ఉమ్మడిగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి కోరారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజేపి గ్రామ, మండల స్థాయి నాయకులతో రమణమూర్తి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతొందని, బిసిలు. ఎస్.సిలపై జరిగే దమన కాండకు అడుకట్ట వేయాలంటే రాష్ట్రంలో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని తెలిపారు. వైసిపి అరాచక పరిపాలనకు అంతమొందించే సమయం ఆసన్నమైందని, ప్రచారంలో భాగంగా ఉమ్మడిగా గ్రామ, మండల స్థాయిలో ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు వివరించి, రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రతినిధులు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, శిమ్మ చంద్రశేఖర్, సదాశివుని రాంబాబు, పీస కృష్ణ, సరిపల్లి మధు, జనసేన నియోజకవర్గ నాయకులు, బలగ ప్రవీణ్‌కుమార్, బిజేపి నాయకురాలు, గొద్దు భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లిని దర్శించుకున్న దువ్వాడ, తిలక్

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో సర్పంచ్ నేతింటి అప్పలస్వామి చిన్నమ్మడులచే నూతనంగా నిర్మించిన శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు పేరాడ తిలక్, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్‌లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు సుమారు 5వేలు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, నందిగాం ఎంపీపీ నడుమూరు శ్రీరామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, రాష్ట్ర కళింగ కర్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరావు, వైకాపా నాయకులు అన్నెపు రామారావు, గడ్డవలస నాగభూషణరావు, పేడాడ వెంకటరావు, బమ్మిడి గణపతిరావు, సంపతిరావు వెంకటరమణ, బొడ్డు చెంచులు, బమ్మిడి గణపతి, కవిటి రామరాజు, హనుమంతు దాలయ్య, సనపల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే అభ్యార్ధులను సర్పంచ్ చిన్నమ్మడు అప్పలస్వామిలు సన్మానించారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఓటు హక్కే వజ్రాయుధం

విశాలాంధ్ర - సోంపేట : ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో ఓటు వజ్రాయుధం వంటిదని మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి పేర్కొన్నారు. ఈమండలం బారువ కొత్తూరు, పాలవలస గ్రామాల్లో శనివారం స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. మండల ద్వాక్రా సంఘాల మహిళలు వెలుగు ఏపీఎం వి.వి.రవణమ్మ, సీసీలు, సీఎఫ్‌లు, సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమాల్లో ఏఓ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా చైతన్యపర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పరిపాలన సమర్ధులు, నిజాయితీపరులు, ప్రజల బాగోగులను తెలుసుకుని సమస్యలను పరిష్కరించే అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు.

కనుల పండువగా కొలువైన సత్యదేవుడు

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణం నడిబొడ్డున సత్యదేవుని కొలువు కోసం రెండేళ్లుగా నిరీక్షించిన భక్తజనం కల శనివారం సాకారమైంది. అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య బాజా భజంత్రీలతో సత్యదేవునిగా కొలువైన శ్రీసత్యన్నారాయణస్వామిని వైభవంగా ప్రతిష్టించారు. శనివారం శుభఘడియల్లో ఉదయం సుమారు 9.30 గంటల సమయంలో వేద పండితులు బ్రహ్మశ్రీ అక్కాజ్యోష్యుల రమేష్‌శర్మ చేతుల మీదుగా ప్రముఖ ప్రవచనకర్త మైలవరపు శ్రీనివాసరావు వేలాది మంది భక్తుల గోవిందనామ స్మరణతో పట్టణం మారుమ్రోగుతుండగా సత్యదేవుడు కొలువైన ఘట్టం అపురూపం... నయనానందం... శోభయమానం. కనులపండువగా సాగిన ఈ మహత్తరమైన ప్రతిష్ట మహోత్సవం నభూతో నభవృతి అన్నట్లుగా నిర్వహించడం విశేషం. సోంపేట పట్టణ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి తండోపతండాలుగా చేరుకున్న భక్తులు అందమైన స్వామివారి విగ్రహాన్ని కనులారా చూసి పునీతులయ్యారు.జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ఆలయ సింహద్వార నిర్మాణంతోపాటు అత్యంత ఆకర్షణీయమైన హిందు సాంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వైభవంగా నిర్మించిన ఆలయం అందరినీ ఆకట్టుకుంటుంది. ఇటువంటి మహత్కార్యానికి విచ్చేసిన ప్రతిఒక్కరు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ స్వామి వారి దర్శనం, అనుగ్రహం కోసం రోజంతా నిరీక్షించినప్పటికి ఏ మాత్రం ఇబ్బందులు లేకుండా సంతృప్తిగా తీర్ధప్రసాదాలు స్వీకరించి స్వామి వారిని దర్శించుకుంటూ వెళ్లడం విశేషం. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నసమారాధనలో పాల్గొని వేలాది మంది భక్తులు సంతృప్తిగా ప్రసాదం స్వీకరించడం విశేషం. కార్యక్రమాలకు గోవింద మాల ధరించిన సేవకులతో పాటు పట్టణంలోని వివిధ వర్గాలకు చెందిన సభ్యులు విశేష సేవలందిచారు.

ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓ లదే కీలక పాత్ర

- ఎన్నికల కమిషన్ ఆదేశాలు అమలు చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఎన్నికల నిర్వహణలో పిఓ, ఎపిఓ కీలక పాత్ర, పిఓ ల విధులు అత్యంత ప్రతిష్టాత్మకం అని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సమూన్ అన్నారు. పిఓ గా విధులు నిర్వహించడం గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఒక్క తప్పు జరగకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయా లని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవిఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై పిఓలు, ఏపివోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండా లని సూచించారు. శనివారం కొర్లకోట శ్రీనివా స ఫంక్షన్ హాల్లో ఆముదాలవలస నియోజక వర్గం సంబంధిత ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాలను జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సమూన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్ని కల నిర్వహణలో పిఓల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పోలింగ్ రోజున, సంబం ధిత పోలింగ్ బూత్ లో పివో దే పూర్తి అధి కరమని చెప్పారు. అందరి విధులపైనా పిఓలకు అవగాహన ఉండాలని సూచించా రు. రీ పోలింగ్ కు ఎక్కడా అవకాశం ఇవ్వకూ దదని, ఎట్టి పరిస్థితి లోనూ తప్పులు, పొర పాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. ఉద యం నుంచే వీలైనంత వరకు వేగంగా పోలింగ్ ప్రక్రియ జరపాలని సూచించారు. పీఓలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహిం చాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా అమలుచేయాలని ఆదేశించారు. తమ వ్యక్తిగత అభిప్రాయాలను ఎక్కడా ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు.ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అనుమానాలు ఉత్పన్నమైన జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనీస్, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనీస్ ని అడిగి అనుమానాలు నివృత్తి చేసుకోవాల న్నారు. హింసకు తావు లేకుండా, ఎన్నికలు తిరిగి నిర్వహించే అవసరం రాకుండా (జీరో వయలెన్స్.. నో రీపోల్), పూర్తి స్వేచ్ఛగా, సజావుగా ఈ దఫా సార్వత్రిక ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా ఎన్నికల కమిషన్ పనిచేస్తున్నదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జిలాని సమూన్ అన్నారు. ఇదే లక్ష్యంతో కృషి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి చోటా పోలింగ్ కి 90 నిమిషాల ముందే తప్పనిసరిగా మాక్ పోల్ నిర్వహించాలని చెప్పారు. మాక్ పోల్ అనంతరం ఈవిఎంలు డిలీట్ చేయాలని, వివి ప్యాట్లు ఖాళీ చేసి సీల్ చేయాలని సూచించారు. పోలింగ్ ఏజెంట్లుగా వాలంటీర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. హ్యాండ్ బుక్, చేయాల్సిన, చేయకూడని జాబితా, చెక్ లిస్ట్ లను తమతో పాటు ఉంచుకోవాలన్నారు. ఎలక్షన్ కమిషన్ సూచనలు ఆదేశాల ప్రకారం అందరూ నడుచుకోవాలి. ఎన్నికల నిబంధనలకు సంబంధించి పుస్తకాలే కాకుండా ఎన్నికలు కమిషన్ 16 వీడియోలు కూడా అంద జేసిందన్నారు. శిక్షణ కీలకమ న్నారు. ప్రతి ఒక్కరిలో కాన్ఫిడెన్స్ మంచిదే ఓవర్ కాన్ఫిడెన్స్ ప్రమాదకరం అన్నారు. హోం వోటింగ్ ఇంత వరకు జరగలేదు ఇదే ప్రథమం. ఎన్నికల నిర్వహణలో పలు మార్పులు జరిగాయి వాటికి సంబంధించి మార్గదర్శకాలు మాస్టర్ ట్రైనీస్ వివరిస్తా రన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు ప్రకారమే అందరూ నడుచుకోవాలన్నారు.శిక్షణ తరగతులకు తప్పనిసరిగా అందరూ హాజరు కావాలని హాజరు కావడంతో పాటు శిక్షణ కార్యక్రమంపై పూర్తిస్థాయి దృష్టి సారించా లన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశానికి సంబంధించి సూచనలు ఉంటాయన్నారు. కార్యక్రమాల్లో ఆర్వో నవీన్, తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
శ్రీకాకుళం
ఆదివారం 31, మార్చి 2024

పోలింగ్ కేంద్రాల భద్రత ఏర్పాట్లు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని ఫరీద్ పేటలో జడ్పీ ఉన్నత పాఠ శాలలో సార్వత్రిక ఎన్నికల కోసం నిర్దేశించిన పోలింగ్ కేంద్రాన్ని ఎస్పి జి.ఆర్ రాధిక శనివారం సందర్శించారు ఈ కేంద్రం వద్ద భద్రత మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు ప్రశాంతంగా పోలింగ్కు ప్రజలకు కౌన్సిలింగ్ నిర్వహించా లన్నారు అనంతరం శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల చిలకపాలెంలో ఈవీఎంలు భద్రపరిచేందుకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించారు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు డిఎస్పీ వైస్ శృతి సిఐ రామచంద్రరావు ఎస్ఐ ఎస్.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఎండల తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

మండలాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి

కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వేసవి వేడి గాలుల తీవ్రత పెరిగే సూచనల దృష్ట్యా విపత్తు నిర్వహణ ప్రణాళికను సిద్ధం చేయాలని, అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్ లను తెరవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రాబోయే వడ గాలుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విపత్తు నిర్వహణపై జిల్లా అధికారులతో కలసి తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వేసవి సమయంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలు, చర్యలపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడ గాలుల కారణంగా జిల్లాలో ఏ ఒక్కరూ మృతి చెందకుండా చూడటమే లక్ష్యమని, వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటికే పలు సూచనలు చేశామని వాటిని కచ్చితంగా అమలు చేయాలని, నీటి టాంకర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రధాన కూడళ్లలో, బస్ స్టాండ్ లలో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంత రాయం కలగకుండా చూడాలని, అగ్నిమాపక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పని చేస్తున్న వారికి కనీస అవసరాలు సమకూర్చాలని చెప్పారు. ప్రాథమిక చికిత్స కిట్లు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని, వీటికి ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అన్ని అంగన్వాడి కేంద్రాలకు ప్యాకెట్ లను సరఫరా చేయాలన్నారు. ప్రతి మండలాల్లో క్యాంపులు నిర్వహించి పశువులకు మేత, త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఎండ తీవ్రత అధికంగా ఉన్న రోజుల్లో ప్రజలు ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు బయటకు రావద్దని, అత్యవసరమైతేనే తప్ప తగు జాగ్రత్తలతో బయటకు రావాలని మీడియా ద్వారా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు తమ సిబ్బందికి జాగ్రత్తలు పాటించేలా చూడాలని, ఈత పేరుతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు పునరావృతం కాకుండా నిరంతరం అప్రమత్తం చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు వేసవి కాలంలో నిర్వహించాల్సిన బాధ్యతలను గురించి విద్యాశాఖ అధికారులు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశం డిఆర్వో ఎం.గణపతి రావు , జిల్లా పంచాయతీ అధికారి వెంకేశ్వర్లు, ప్రకృతి విపత్తుల సంస్థ నుంచి పి.రాము, డిఆర్డిఏ పీడీ పి.కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పిడి బి.శాంతి శ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే.శ్రీధర్, సీపీవో ప్రసన్నలక్ష్మి, గ్రామ సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవ రావు, జిల్లా ట్రాన్స్‌ఫోర్ట్ అధికారి ఎ.చంద్ర శేఖర్ రెడ్డి, డిఎంహెచ్ఓ బి.మీనాక్షి, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి మోహనరావు, అర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ జేడీ కిషోర్ పాల్గొన్నారు.

అటవీశాఖ చిరునామా ఎక్కడ..?

విశాలాంధ్ర - మందస : మండలంలో అటవీశాఖ ఉద్యోగులు జాడ పూర్తిగా కనిపించకపోవడంతో అటవీశాఖ పరిధిలో ఉన్న టేకు, నీలగిరి తదితర వివిధ రకాల కలప ప్లాంటేషన్లు నుంచి అక్రమంగా తరలిపోతుంది. అటవీశాఖ పరిధిలో పని చేస్తున్న కొంతమంది బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్లు, బీట్ ఆఫీసర్లే కలప వ్యాపారం చేసుకుంటున్నారు.

దశాబ్దాల తరబడి బదిలీ కాకుండా స్థానికంగానే ఉంటూ మండలంలోని పలు గ్రామాల్లో కర్రల కోత మిషన్లు బినామీ పేర్లతో ఏర్పాటు చేసుకొని ప్రత్యేక షెడ్లు నిర్మించుకున్నారు. కర్రల కోత మిషన్లు ఏర్పాటు చేసుకున్న షెడ్లు పరిసరాల్లో స్వంతంగా ఆధునాతనమైన వసతిగృహాలు బంగ్లాలు మాధిరిగా నిర్మించుకున్నారు. అంతేకాకుండా డ్యూటీలకు వెళ్లకుండా కలపతో వస్తువులు కూలీలతో తయారు చేయించి ఇతర జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఒడిస్సా రాష్ట్రం నుంచి కూడా మహేంద్రగిరుల నుంచి ఇక్కడకు ఈ ఉద్యోగులు దళారులతో దిగుమతి చేస్తున్నారు. ప్రత్యేక వాహనాలు, అద్దెకు ఇస్తున్నారు. అటవీశాఖలో ఉద్యోగం చేస్తూ వాహనాలు అద్దెకు ఇవ్వడం కలప వ్యాపారం బహిరంగంగా చేస్తుండడం మండలంలో చర్చనీయాంశమైంది. డ్యూటీలకు వెళ్లకుండా ఇళ్ల వద్దే నివాసముంటూ సొంత వ్యాపారాలు చేసుకొని కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. అటవీశాఖలో రేంజరు, డిఆర్‌వోలు ఎవరో వీరికి తెలియదంటే ఈ శాఖ ఎలా పని చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది.

మందసలో ఉండాల్సిన డెప్యూటీ రేంజరు కార్యాలయాలు మూడు దశాబ్దాలుగా కని పించడం లేదు. కలప అక్రమ వ్యాపారంపై నిఘా కొరవడింది. కంచే చేసు మేసే విధంగా అటవీశాఖ తయారైంది. ఏడాదికోసారి తనిఖీలు పేరిట వచ్చే ఆ శాఖ అతిథులకు కలప వ్యాపారం చేసే సిబ్బందే మామూళ్లల ముట్టచెప్పి అటవీశాఖ పని తీరు బేష్ అనిపిస్తుంటారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కలప అక్రమ వ్యాపారం చేస్తున్న ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపునకు సమిష్టి కృషి టిడిపి నేతలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : టిడిపి జనసేన బిజెపి నిర్దేశించిన కోటమ అభ్యర్థుల గెలుపునకు సమిష్టిగా కృషి చేస్తామని టిడిపి నేతలు స్పష్టంగా చేశారు ఎచ్చెర్ల లోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల టిడిపి నేతలు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు పొత్తు ధర్మాన్ని పాటిస్తూ అభ్యర్థులు విజయమే లక్ష్యంగా ముందుకు సాగు తా మన్నారు ఎన్నో ఏళ్లుగా టిడిపి పటిష్టతకు పని చేశామని అయితే తమ ముందస్తుగా ఎలాంటి సమాచారం లేకుండా ఎంఎల్ఏ టికెట్ను బిజెపికి కేటాయించారని అన్నారు పార్టీ శ్రేణులను సమన్వయపరిచేలా పార్టీ అధి ష్టానం తీసుకోవాలన్నారు పార్టీ తరపున నియోజకవర్గంలో ఇన్చార్జిని నియ మిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో లావేరు రణస్థలం జీసేగడం మండ లాల పార్టీ అధ్యక్షులు ముప్పిడి సురేష్ లంక శ్యామ్ కొమరాపు రవి మాజీ ఎంపీపీలు గొర్లి విజయ్ కుమార్ డీజీఎం ఆనందరావు పార్టీ నేతలు వావిల పల్లి రామకృష్ణ సన్యాగజపతి పిన్నింటి మధుబాబు పిసిని జగన్నాథం రాజ పంతుల ప్రకాష్ రావుబోర శ్రీనివాసరావు రాజారావు పాల్గొన్నారు

అచ్చంనాయుడు సమక్షంలో పలువురు తెలుగుదేశంలో చేరిక

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : ఈ మండలం భావన పాడు పంచాయతీలో కల, పలువురు వైకాపా కుటుంబాలు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే కింజరాపు అచ్చె న్నాయుడు సమక్షంలో శనివారం రాత్రి తెలుగుదేశం పార్టీలో చేరారు. భావన పాడు పంచాయతీ ఉపసర్పంచ్ గోరకల దుర్గారావుతో పాటు పలువురు చేరడంతో తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కింజరాపు మ్మోహన్ నాయుడుతో పాటు, సంతబొమ్మాలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కోటబొమ్మాలి, టెక్కలి, నందిగాం మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్ల లోని శ్రీనివాస ప్రార్థన మందిరం ఆవరణలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు శ్రీ పద్మావతి సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు ఆది మూలపు వెంకటపతి దాసు నాగేశ్వరరావు శర్మ సంతోష్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

గాయపడ్డ యువకుడు మృతి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి: జనవరి 7వ తేదీనా మండలం నిమ్మాడ ఎఫ్‌సీ గొడౌన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాధంలో ఉమ్మిలాడ పంచాయతీ ఉప్పాడపేట గ్రామానికి చెందిన ఉప్పాడ ధనుంజయరావు (20) రోడ్డు పడి గాయపడడం పాఠకులకు విదితమే.. అయితే గాయ పడిన ధనుంజరావును విశాఖపట్నం కెజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ షేక్‌మహ్మద్అలీ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

మూడు రాజధానులు ఎక్కడున్నాయో చూపిస్తే పోటీ నుంచి తప్పుకుంటా

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : భావనపాడు ఎన్నికల ప్రచార సభలో మూడు రాజధానులు ఎక్కడ ఏర్పాటు చేశారో నిరూపిస్తే టెక్కలి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీ నుంచి తప్పుకుంటానని, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు నాయుడు సవాల్ విసిరారు. శనివారం రాత్రి సంతబొమ్మాలి మండలం భావనపాడు గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటు చేసామని కర్నూలులో జరిగిన సభలో అబద్ధాలు చెప్పారని అన్నారు. అలాగే ఎన్నికల ముందు ఈ రాష్ట్ర ప్రజలకు ఎన్నో అబద్ధాలు చెప్పి ముఖ్యమంత్రి అయ్యారని, ఈసారి అటువంటి అబద్ధాలను, మోసాలను మీరందరూ నమ్మకుండా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేయాలని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి స్వంత చిన్నాన్నైన వైయస్ వివేకా రడ్డి హత్య సంఘటనలో ఎన్నికలు ముందు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నంగనాచికబుర్లు చెబుతున్నారని, ఐదు సంవత్సరాలు కాలంలో ఏ రోజైనా హత్య విషయంలో ఎక్కడైనా అధికారులతో రివ్యూ చేసారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అలాగే ఫిషింగ్ హార్బర్ పేరు మార్చి, బ్రాహ్మణపాడు పోర్టు పేరు మార్చి మత్య కారులకు మోసం చేశారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే, మళ్లీ భావనపాడు పోర్టును నిర్మించేందుకు ప్రయత్నం చేస్తామని అచ్చం నాయుడు అన్నారు. అలాగే గత ఐదు సంవత్సరాలలో తన ముందుంచిన సమస్యలను అధికారం వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు చేయిస్తానని భావనపాడు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రలలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటుకు మీ అందరూ సహకరించాలని, ఈ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలకు తప్పుతోవ పట్టించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అధికారములోకి రానివ్వకుండా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, మాజీ పిఎస్సిఎస్ అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాదరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మెండ దాసునాయుడు, రెడ్డి అప్పన్న,, బోయిన్ రమేష్, సూరాడ భీమారావు, సూరాడ ధనరాజు, సురాడ దాసురాజ్, వారాధి చంటి, మోడీ రామచంద్రరావు, అడ్ల దానెసు, తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

శ్రీముఖలింగంలో 100 టీడీపీ మద్దతు కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - జలుమూరు : నరసన్నపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జోరందుకుంటున్నాయి. రోజు రోజుకు టిడిపి ని వీడే వారి సంఖ్య పెరుగుతుంది. సంక్షేమ పాలనకే ప్రజలు జై కోడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారు. జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో మాజీ సర్పంచ్ తోపాటు 100 తెలుగు దేశం పార్టీ మద్దతు కుటుంబాలు శనివారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, మాజీ సర్పంచ్ బసవ యోగేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ తోపాటు 100 కుటుంబల వారికి వైసీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదర పూర్వంగా ఆహ్వానించారు. జగనన్న చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పాలనకు ఆకర్షితులమై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వీరు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణదాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రికి పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు పలకాలని, మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీముఖలింగంలో టిడిపి నుండి వైసీపీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ బసవ యోగేశ్వరరావు, మెట్ట సత్యవతి, స్కూల్ కమిటీ చైర్మన్ గుంట సింహాచలం, సతివాడ విజయలక్ష్మి, తోపాటు పలు కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, పిఎ సిఎస్ అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు మొజ్జాడ శ్యామలరావు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బసవ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.